పత్రికాప్రకటన కాకినాడ నవంబరు 04, 2019.

జిల్లా లో విహార యాత్రల నిమిత్తం నడిపే బోట్లకు పెర్రిఫాయింట్స్ వద్ద కంట్రోలు రూంలు ఏర్పాటు చేయాలని జిల్లా కలక్టరు డి.మురళీధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ బోట్స్ భద్రత చర్యలు బోర్డు మీటింగ్ కలక్టరు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ కంట్రోల్ రూంలు దేవిపట్నం, పోశమ్మగండి వద్ద తొలుత ఏర్పాటు చేయాలన్నారు. ఈ కంట్రోల్ రూమ్ లలో ఇంటర్ నెట్ సౌకర్యం, ఇయర్ ఫోన్స్, పోలీస్ కమ్యూనికేషన్, లైఫ్ జాకెట్స్, బోట్ లో ఎక్కేవారి వివరాలు జాబితాతో పాటు టికెట్ తీసుకున్న వివరాలు ఉండాలని కలక్టరు సూచించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ ఎస్.పి అద్నాన్ నయీంఅస్మీ, రాజమహేంద్రవరంఅర్బన్ ఎస్.పి షిమోషీబాజపాయ్, పోర్టు అధికారి, ఇరిగేషన్ ఎస్.ఇ కృష్ణారావు, టూరిజం ఆర్‌డి మల్లిఖార్జున, తదితరులు పాల్గొన్నారు.

( సమాచారశాఖచే జారీ)